క్లుప్తంగా

నేడు జాబ్ మేళా

కాచిగూడ: భారత్ సేవ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 4న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు అబిడ్స్, మణి కొండ లోని సేవా కేంద్రాల్లో జాబ్ మేళా నిర్వ హిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ అడప వెంకట్‌రెడ్డి తెలిపారు. మార్కెటింగ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జి క్యూటివ్స్, ఫీమేల్ టెలికాలర్స్, డీటీపీ డిజై నర్స్, వెబ్ డిజైనర్స్, సేల్స్ టీం లీడర్స్, ఎడ్యు కేషన్ కౌన్సెలర్స్, రిసెప్షనిస్టులు, ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కౌన్సెల్లర్లు, ట్రైనింగ్ సెంటర్ మేనే జర్స్, డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ తదితర పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగుతా యన్నారు.మరిన్ని వివరాలకు 9959363083 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

రేపు మహాభాష్యం చిత్తరంజన్ సంస్మరణ సభ

కాచిగూడ: బాలానందం ట్రస్ట్ అధ్యక్షులు, లలిత సంగీత విద్వాంసులు స్వర్గీయ మహా భాష్యం చిత్తరంజన్ సంస్మరణ సభను ఈ నెల 5న నారాయణగూడలోని బాలానందం భవ న్‌లో నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ కార్యదర్శి జె.వి.కా మేశ్వరి తెలిపారు. సాంస్కృతిక, సంగీత అభి మానులు, అందరూ పాల్గొని చిత్తరంజన్‌కు నివాళులర్పించాలని ఆమె కోరారు.

వీరన్న మృతి బాధాకరం

● ఎమ్మెల్యే ముఠా గోపాల్



వీరన్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: సాక్షి సీనియర్ రిపోర్టర్ మద్దినేని వీరన్న మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. గురువారం భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముషీరా బాద్ చౌరస్తాలో వీరన్న సంతాప సభ జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఠా జైసింహ, శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్‌చారి, శివ ముదిరాజ్, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, ఉమాకా ంత్, భాస్కర్, సీనియర్ జర్నలిస్టులు కనకరాజు, సాగర్, జహంగీర్, కనకాచారి పాల్గొన్నారు.

నేడు ఐఎఫ్‌టీయూ కార్మిక గర్జన



మాట్లాడుతున్న సూర్యం

ముషీరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో వివిధ రం గాల కార్మికుల సమస్యల పరిష్కారానికి శుక్రవా రం కార్మిక గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం అన్నారు. విద్యానగర్ మార్క్స్ భవన్‌లో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 50 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు 28 రోజులుగా కనీస వేతనాలు సమ స్యల కోసం నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. తక్షణమే సమ్మెను పరిష్కరించాలని, కనీస వేత నాలు జీవోలను విడుదల చేయాలని, బీడీ పరి శ్రమలో పని చేస్తున్న ప్యాకర్స్ నెలసరి ఉద్యోగు లందరికి జీవన భృతి ఇవ్వాలని తదితర డిమాండ్లతో కార్మిక గర్జన నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్య క్షులు ఎస్.ఎల్.పద్మ, వి.ప్రవీణ్ పాల్గొన్నారు.

10న మున్నూరు కాపుల అసెంబ్లీ ముట్టడి

కాచిగూడ: సామాజిక, రాజకీయ, ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన మున్నూరుకాపుల సంక్షేమం, అభివృద్ధి కోసం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న చలో అసెంబ్లీ ముట్టడి కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాచిగూడలోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహాన్ని ఎండో మెంట్ పరిధి నుంచి తొలగించి మున్నూరుకాపు లకు బీసీ బంధును ప్రకటించాలన్నారు. మహే ష్, రాములు, రామిని సందీప్, రాము, సం దీప్, సుధ, పుప్పాల ప్రభాకర్, బోయిని శివ, కిష్టంగారి ప్రకాష్, శివ, మార్గం కనుకుంట్ల రాం చందర్, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్మనెంట్ కోసం అధ్యాపకుల పోరుబాట

ఉస్మానియా యూనివర్సిటీ: ఉద్యోగాల పర్మ నెంట్ కోసం ఓయూ కాంట్రాక్టు అధ్యాపకులు పోరుబాట పట్టారు. గురువారం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కాలేజీ నుంచి సిద్ధి పేటలోని వేంకటేశ్వర్ల టెంపుల్ వరకు పాద యాత్ర చేపట్టారు. పర్మనెంట్ కోసం అనేక ఆం దోళన కార్యక్రమాలు, విన్నపాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జేఏసీ చైర్మన్ శ్రీధర్‌కుమార్, వర్కింగ్ చైర్మన్ రామేశ్వ రరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉం డగా మరో నేత వేల్పుల కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ గేటు వద్ద రిలే నిరహారదీక్ష చేపట్టారు. అసెంబ్లీ కాంట్రాక్టు అధ్యాపకుల సమస్య పరి ష్కారం అయ్యే వరకు రిలే నిరహార దీక్షలు కొనసాగిస్తామన్నారు.

నులిపేద్దాం

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



మాత్రలు వేస్తున్న వైద్యులు



విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేస్తున్న కన్నె ఉమా రమేష్ యాదవ్



మాత్రలు వేస్తున్న కార్పొరేటర్

కాచిగూడ: మారుతున్న వాతావరణంతో విష జ్వ రాలు, అంటువ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ చిన్నారులను రక్షించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని కాచిగూడ కార్పొరే టర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్ అన్నారు. గురువారం కాచిగూడలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు కడు పులో నులిపురుగులు ఉండటం సహజమని వాటి నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. నులిపురుగులు ప్రమాదకరం కానప్పటికీ వాటిని అశ్రద్ధ చేస్తే తీవ్ర అనారోగ్యానికి గురవుతారని తెలి పారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ నర్సుబాయి, ఏఎన్ ఎం ఇందిర, ఆశా వర్కర్ సబిత, బీజేపీ నేతలు బి.భీ మ్‌రాజ్, ఎస్.రవియాదవ్ పాల్గొన్నారు.

పటేల్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో..

అంబర్‌పేట: చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు విధిగా వేయించాలని అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ కోరారు. గురు వారం జాతీయ నులి పురుగుల నివారణ దినో త్సవాన్ని పురస్కరించుకుని పటేల్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కార్పొ రేటర్ ప్రారంభించారు. డివిజన్‌లోని అన్ని పాఠశా లల విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు, ఎస్ఎఫ్ఏ సి బ్బంది పాషా, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో..

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగ ర్‌లోని ప్రభుత్వ పాఠశాల, గాంధీనగర్‌లోని అభ్యు దయ ఉన్నత పాఠశాలలో ఆరోగ్యశాఖ అధికా రులతో కలిసి గురువారం కార్పొరేటర్ ఎ.పావనివిన య్‌కుమార్ నులిపురుగుల నివారణ మాత్రలు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ యూపీహెచ్‌సీ డాక్టర్ అవంతి, ఏఎన్ఎం కృపారాణి, అనిత ఆశ వర్కర్ భవాని, దుర్గ, టీచర్ రేణుకా, బీజేపీ నాయకులు వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, సత్తిరెడ్డి, శ్రీకాంత్, ప్రకాష్‌యాదవ్ పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

చిక్కడపల్లి: మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిం పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. తెలంగాణ గంగ తెప్పోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20న జరగబోయే గంగ తెప్పోత్సవం, బోనాల పండుగకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, బ్యానర్లను గురువారం ముఠాగోపాల్ ఆవిష్కరించి మాట్లా డారు. మత్స్యవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న బెస్తల సం క్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే గత తొమ్మిది ఏళ్లుగా ప్రభుత్వం ఉచితంగా చేపలను అందిస్తుందన్నారు. చేపల వృత్తిని పెంచడం, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ నీలి విప్లవాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జైసింహ, గంగ తెప్పోత్సవం కమిటీ అధ్యక్షుడు మహేందర్, సహాయ కార్యదర్శి గుండు జగదీశ్‌బా బు, నాయకులు బి.రాజు, బాబురావు, సురేశ్, అనీష్, కొండల్ నర్సింగ్‌ప్రసాద్, రాంచందర్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

కాచిగూడ: అనాథల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ, ప్రత్యేక కమిషన్, ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని అంజలీ తెలంగాణ అనాథల హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మం త్రి సత్యవతి రాథోడ్‌ను కలిసి వినతి పత్రం అం దజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 24 జూన్ 2015లో అనాథ పిల్లలకు అమ్మా నాన్నా ప్రభు త్వమే అని వేసిన సబ్ కమిటీలో నిర్ణయించిన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలన్నారు. అనా థలకు ఏ సమస్య వచ్చినా 24 గంటల్లో పరి ష్కారం అయ్యే విధంగా చీఫ్ సెక్రటరీ కార్యా లయం, డీజీపీ ఆఫీస్‌లో ప్రత్యేక కౌంటర్లు, ఒక టీమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలన్నారు.

సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ముషీరాబాద్: సెంట్రింగ్ కార్మికులు, గ్రేటర్ హైద రాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాం ట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.కృష్ణ, చైర్మన్ పరశురాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.డి.చాంద్‌లు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి బీఆర్ఎస్ నాయకులు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సభ సమావేశ వివరాలను గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. విధి నిర్వ హణలో సెంట్రింగ్ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు నష్టప రిహారం చెల్లించాలని కోరారు. కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఉచిత బస్సు, రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. తమ న్యాయమైన సమస్యలపై రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావుకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. త్వరలో అన్ని నియోజక వర్గాల ఎమ్మెల్యేలను కలిసి తమ సమస్యలను పరి ష్కరించాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ కోశాధికారి సి.విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు నీలయ్య, కుంటయ్య, సుధాకర్, రమేష్, వెంకటయ్య, రవి, సతీష్, లింగమయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సింగపూర్ సాంస్కృతిక కళా సారథి మహా సభలకు వంశీ రామరాజు



చిక్కడపల్లి: సింగ పూర్‌లో ఉంటున్న తెలుగు వారి సాంస్కృ తిక సంస్థ సాంస్కృతిక కళా సారథి తృతీయ వార్షికోత్సవ మహా సభ లకు వంశీ సంస్థల అధి నేత వంశీ రామరాజును ప్రత్యేక అతిథిగా ఆహ్వానించినట్లు సంస్థ ప్రతి నిధులు రత్నకుమార్, రాధిక మంగిన పూడి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీన జరిగే వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఇండియా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాంమాధవ్, పాల్గొనగా కవి జన్నవిత్తుల, సింగపూర్ తెలుగు సమాజం పూర్వ అధ్యక్షుడు వి.సత్యమూర్తి పాల్గొంటారని తెలిపారు.

తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అంబర్‌పేట: దశలవారీగా పైప్‌లైన్ వ్యవస్థను ఆధునీ కరించేందుకు చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. గురువారం గోల్నాక డివిజన్ మారుతినగర్‌లో రూ.6 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న తాగునీటి పైప్‌లైన్ పను లను కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం స్థానికం గా పాదయాత్ర చేసి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి అప్పటికప్పుడు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కరపత్రాల పంపిణీ

అంబర్‌పేట: పేదలకు డబుల్ ఇళ్లు ఇవ్వాలంటూ ఈ నెల 7న బీజేపీ తలపెట్టిన ధర్నాను విజయవం తం చేయాలని బీజేపీ నాయకులు గురువారం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో ఎరుకల బస్తీ, తురాబ్ నగర్, బతుకమ్మకుంట ప్రాంతాల్లో ధర్నాకు సం బంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా పలువురు మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూ మ్‌ల హామీ నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైం దని గౌతమ్‌రావు విమర్శించారు. ఈ కార్యక్రమం లో వెంకట్‌రెడ్డి, కృష్ణగౌడ్, అజయ్‌కుమార్, చుక్క జగన్, బాలకృష్ణ పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

అలరించిన భాగమతి నాటక ప్రదర్శన

చిక్కడపల్లి: నైజాం నవాబు కులీకుతుబ్‌షా కుమారుడు ఇబ్రహీమ్ కుతుబ్‌షా నర్తకి భాగమని ప్రేమించినట్లు ప్రాచుర్యంలో ఉన్న కథను నాటకంగా ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ మలిచి గురువారం రాత్రి త్యాగరాయగానస భలో తన దర్శకత్వంలోనే ప్రదర్శించారు. ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ కులీకుతుబ్‌షాగా వయసు మళ్లిన పాత్రతో పాటు పాతికేళ్ల ఇబ్రహీమ్ గానూ ఎనభైపై బడిన వయస్సులోనూ నటించి నటన పట్ల ఆయనకున్న తపన చాటుకున్నారు. భాగమతిగా డాక్టర్ వందన నటించి పాటలతో ఆకట్టుకున్నారు. కందుకూరు రుద్రకవిగా డాక్టర్ వెంకటాచారి, జాగీర్దార్ పాత్రలో జంగయ్యగౌడ్, కోధికారిగా ప్రభాకర్, మంత్రిగా వెంకటకృష్ణ తమ తమ పాత్రలతో ఆకట్టుకున్నారు.

ఓబీసీ జాబితాలో వీరశైవ లింగాయత్‌లను చేర్చాలి



కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

ముషీరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని వీరశైవ లింగా యత్‌లు లింగ బలిజలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం న్యూఢిల్లీలోని కేంద్ర సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్, కేంద్ర మంత్రి మంత్రి కిషన్‌రెడ్డిని వారివారి కార్యాలయాల్లో కలిసి వినతిపత్రం సమరి ్పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వీరశైవ లింగాయత్‌ల పరిస్థి తులు దారుణంగా ఉన్నాయని ఇప్పటికే 90 శాతం మంది చాలా వెనుకబడి ఉన్నారని వీరి అభివృద్ధి ఎప్పుడు జరుగుతుందో అని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు విద్యా, ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు వీరశైవ లింగాయత్‌లకు అందడం లేదని తెలంగాణ రాష్ట్రంలో వీరశైవ లింగాయత్‌లను 2009లో బీసీల్లో కలిపిన కానీ 18 సంవత్సరాలు గడి చిన ఇప్పటికి కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జాబితాలో చేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలనే ఉద్దేశంతో మంత్రుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్, కేంద్ర కమిటి సభ్యులు డాక్టర్ కె.శివప్ప, అవిటి మధు సుధన్, గణపతి చించోలే పాల్గొన్నారు.

రైల్లో సెల్‌ఫోన్ చోరీ

కాచిగూడ: రైల్లో సెల్‌ఫోన్ చోరీపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపిన వివరాల ప్రకారం.. బెంగళూర్‌కు చెందిన జావెద్ ఇబ్రహీం గత నెల 30న జైపూర్-మైసూర్ రైల్లో కాచిగూడకు వస్తున్నాడు. పూర్ణజంక్షన్ వద్దకు రాగానే అతని సెల్‌ఫోన్ చోరీకి గురైంది. బాధి తుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పోలీ సులకు బదిలీ చేశారు.

సెంట్రల్ లైబ్రరీ సెక్యూరిటీ మృతి

చిక్కడపల్లి: ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చిక్కడప ల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో ఉంటూ సేవలు అం దిస్తున్న ఎండీ సలీమ్(55) బుధవారం రాత్రి ఆక స్మికంగా మరణించడంతో గ్రంథాలయ సిబ్బం ది, విద్యార్థులు, దిగ్భ్రాంతికి గురయ్యారు. గ్రం థాలయంలో గత కొంతకాలంగా సెక్యూరిటీ సిబ్బందిగా సేవలను అందిస్తున్నాడు. గురు వారం ఉద్యోగులు అశోక్, తోటి సెక్యూరిటీ సిబ్బంది గ్రంథాలయ ప్రాంగణంలో సలీమ్ చిత్రపటానికి నివాళులర్పించారు. సలీమ్ మరణానికి కారణాలు తెలియరాలేదు. చాలా కాలంగా ఒంటరిగా ఉంటున్నాడు. ఆధార్‌కా ర్డులో ఇందిరాపార్కు ప్రాంతం ఉన్నట్లుగా అడ్రస్ ఉందని లైబ్రరీ ఉద్యోగులు చెబుతు న్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ప్రసన్నరామ్మూర్తి, కార్యదర్శి పద్మజ, సుబ్బల క్ష్మి, ఉద్యోగి సుకేష్ పాల్గొన్నారు.

'చలోఢిల్లీ'కి రైల్వే కార్మికులు తరలిరావాలి

సికింద్రాబాద్: ఢిల్లీలో ఈ నెల 10న జరిగే పార్లమెం ట్ మార్చ్‌కు రైల్వే కార్మికులు తరలిరావాలని మజ్దూర్ యూనియన్ జోనల్ జనరల్ సెక్రటరీ శం కర్‌రావు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. 2003లో అప్పటి బీజేపీ ప్రభుత్వం మోసపూరితంగా ఆర్డి నెన్స్ ద్వారా భవిష్యత్ నియామకాల కోసం పెన్షన్ సర్వీస్‌ను రద్దు చేసిందన్నారు. 2013లో కాంగ్రెస్ పెట్టిన పీఎఫ్ఆర్‌డీఏ బిల్లుకు బీజేపీ మద్దతు తెలి పిన ఎన్‌పీఎస్ బిల్లు పాస్ చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులందరూ ప్రభుత్వం అమలు చేసిన అన్యాయమైన ఎన్‌పీ ఎస్‌తో బాధపడుతున్నారని, వారి పదవీ విరమణ అనంతరం వారి జీవితం చీకటిగా మారింద న్నారు. ఉద్యోగులపై ప్రభుత్వం విధించిన ఈ అన్యాయమైన విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఏఐఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా, మార్గదర్శకత్వంలో ఓపీఎస్ అమలు కోసం పోరా డుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నా మన్నారు. ఆగస్టు 10న పార్లమెంట్ చుట్టుము ట్టడంతో పాటు, అన్ని రైల్వేలు, భారత ప్రభుత్వ ఉద్యోగులందరితో రాంలీలా మైదానంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

సాంకేతికతతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి



మాట్లాడుతున్న మహమూద్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: విద్యార్థులు తమ సాధారణ విద్యతో పాటు సాంకేతిక విద్యను ఉప యోగించుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కోవాలని టీఎస్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్ అన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ప్రవిష్ట-2కే 23 పేరిట నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్ష ణతో పాటు పట్టుదల ఉంటేనే ఉన్నత శిఖరాలు అధి రోహిస్తారని తెలిపారు. అంతేకాకుండా సేవాభావం తో కూడిన ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌లలో చేరాల్సిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు గ్రాడ్యుయే షన్ చదువుతూనే పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. లెఫ్టినెంట్ కర్నల్ శరత్ తూపురాణి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తమ దేశ ప్రతిష్టతతో పాటు ప్రపంచంలో జరిగే విషయాలను అన్వేషిం చాలని సూచించారు. ఏ రంగంలో ఉన్నా క్రమశిక్షణ ఉంటే మంచి గుర్తింపు వస్తుందన్నారు. అవంతి విద్యా సంస్థల అధ్యక్షురాలు ఎం.జ్ఞానేశ్వరి, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ప్రియాంక, ప్రొ ఫెసర్ డి.చె న్నప్ప, బ్రహ్మచారి సత్యచైతన్యస్వామి, అవంతి విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.ఎస్.ఎస్.సందీప్, డైరెక్టర్ డాక్టర్ వై.జయప్రద, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.వీరసా మయ్య, డైరెక్టర్ డాక్టర్ డి.వెంకట్‌రావు పాల్గొన్నారు.

మోహనకృష్ణకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలి



మోహనకృష్ణను సన్మానిస్తున్న చెన్నారావు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రముఖ కర్ణాటక సం గీత గాయకులు, కళారత్న డీవీ. మోహనకృష్ణకు కేం ద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని జాతీయ వాయిద్య కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షులు ఎల్.వి.చెన్నారావు డిమాండ్ చేశారు. గురువారం .మోహనకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయ నకు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనం తరం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెన్నారావు మాట్లాడుతూ.. ఇలాంటి ప్రముఖ కళాకారులను ప్రభుత్వం గుర్తించి తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. అంతేకాకుం డా రాష్ట్ర ప్రభుత్వం కూడా తెలుగు యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ఇవ్వాలని కోరారు. ఇలాంటి గొప్ప కళాకారుల సేవలను ప్రభుత్వం గుర్తించి గౌరవిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి.ఎల్.వి.రమణ, నగర అధ్యక్షులు హన్మంతు, కార్యదర్శి నగేష్ తది తరులు పాల్గొన్నారు.

13న తైక్వాండో ఓపెన్ కరాటే టోర్నీ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బి.లక్ష్మయ్య తదితరులు

కాచిగూడ: గ్రేటర్ హైదరాబాద్ తైక్వాండో ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 13వ తేదీన కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తారని జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరె క్టర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డాక్టర్ బి.ల క్ష్మయ్య, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధానకా ర్యదర్శి సుబ్రహ్మణ్యం, జిల్లా జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.ప్రసాద్‌రావు పేర్కొ న్నారు. పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరిగే క్యాడెట్, సబ్ జూనియర్, జూనియర్ బాల బాలికలు సీనియర్ పురుషులు, మహిళల తైక్వాండో పోటీల్లో విజేత లకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు.

బస్సు ట్రిప్పుల పునరుద్ధరణకు వినతి

అంబర్‌పేట: కరోనా తర్వాత నిలిపివేసిన ఆర్టీసీ బస్సు ట్రిప్పులను పునరుద్ధరించాలని బీజేపీ ఓబీసీ మోర్చా కోఆర్డినేటర్ జి.ఆనంద్‌గౌడ్ గురువారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు వినతిపత్రం ఇచ్చారు. పటేల్‌నగర్ చౌరస్తా నుంచి కోవిడ్‌కు ముందు బస్సులు తిరిగేవని, కోవిడ్ తర్వాత రద్దుచేసి ఇప్పటి వరకు పునరుద్ధరించలేదని ఆర్టీసీ ఎండీకి వివరించారు. దీనిపై ఉప్పల్ డిపో మేనేజర్‌కు పలు మార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేదని బస్సు ట్రిప్పులు రద్దుతో పటేల్‌నగర్ చౌరస్తా నుంచి రాక పోకలు సాగించడానికి ప్రజలు అవస్థలు పడు తున్నారన్నారు. వెంటనే బస్సు ట్రిప్పుల పునరుద్ధ రణకు చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు.



ఎండీ సజ్జనార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆనంద్‌గౌడ్

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



విజ్ఞులతకు మెమొంటోను బహూకరిస్తున్న అచ్యుతదేవి

కాచిగూడ: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ మహిళ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజ్ఞులత అన్నారు. గురువారం నారా యణగూడలోని రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి మహిళా కళాశాలలో దీక్షారంభ్ పేరుతో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఇం డక్షన్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశిం చుకొని ముందుకు సాగాలన్నారు. అనేక రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, వాటిని అంది పుచ్చుకోవాలని సూచించారు. బట్టీ విధానానికి స్వస్తి చెప్పి పరిపూర్ణంగా విషయాన్ని సంగ్రహించాలని తెలిపారు. ఇష్టపడి చదివితే ఫలితం ఉంటుంద న్నారు. రెడ్డి మహిళా కళాశాల క్యాంపస్‌లోని వస తులను సద్వినియోగం చేసుకుంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ ప్రొఫెసర్ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అచ్యుతదేవి, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ కవిత పాల్గొన్నారు.

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు బహిష్కరిస్తాం

దళిత బహుజన పార్టీ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్



మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణ స్వరూప్

కాచిగూడ: మణిపూర్‌లో క్రిస్టియన్ సమాజంపై, దేశ వ్యాప్తంగా దళిత జాతులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలకు నిరసనగా ఆగస్టు 15న జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను బహిష్కరిస్తు న్నట్లు దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ తెలిపారు. గురువారం దళిత బహుజన పార్టీ హైదరాబాద్ నేతలు బీరం సతీష్ కుమార్, దేవునూరి శ్రీనివాస్, ఇటికల గణేష్, సుబ్బారావుతో కలిసి ఆయన మాట్లాడారు. దళిత, క్రిస్టియన్ జాతులకు ఈ దేశంలో స్వాతం త్ర్యం, స్వేచ్ఛ లేదని, నేటికి వారిని బానిసలుగానే చూస్తున్నారన్నారు. మణిపూర్‌లో ఆదివాసీ, క్రిస్టి యన్ మహిళలను వివస్త్రను చేయడం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలున్నాయని ఆరోపించారు. ఆర్ఎస్ ఎస్, బీజేపీ మద్దతు దారులతో మణిపూర్ రాష్ట్ర పోలీస్ యంత్రాంగం కుమ్మక్కై వందలాది క్రిస్టియన్ గ్రామాలపై దాడులు చేసి రెండు వేలమంది ఆదివాసీ, క్రిస్టియన్ జాతుల వారిని హత్య చేశారని అన్నారు.

గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలి



ధర్నా చేస్తున్న అభ్యర్థులు

చిక్కడపల్లి: గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ పలువురు అభ్యర్థులు గురువారం సాయంత్రం చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ ఆవర ణలో ధర్నాకు దిగారు. దాదాపుగా 25 మంది అక స్మాత్తుగా లైబ్రరీకి చేరుకుని ఆవరణలో బైఠాయించి సీఎం గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఈ నెలలో 29, 30 తేదీలో పరీక్షలు ఉన్నాయని ఈ నెలలోనే తెలంగాణ గురుకుల టీచర్ల ఎగ్జామ్, స్టాఫ్ వర్క్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (అర్బన్ డెవలప్‌మెంట్), పాలిటెక్నిక్ జూని యర్ లెక్చరర్ ఎగ్జామ్, కేంద్ర ప్రభుత్వ ఎస్ఎస్‌సీ, ఐబీపీఎస్, వచ్చేనెల టెట్ ఉండంతో గ్రూప్-2 పరీ క్షలకు ప్రిపేర్ కావడం కష్టమవుతుందని కాబట్టి ఈ పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.